# పిల్లల పాటలు

ఈ "ఊగాడమ్మా" పిల్లల పాట గోదావరి జిల్లాల్లో ప్రచారం పొందిన పాట అని తెలియవచ్చింది.బాలుడయితే మోకాళ్ళ మీద ఊగిస్తూ ఇలా పాడుతూ ఉంటారు

ఊగాడమ్మా ఊగాడూ
ఊగే చిలుకా ఊగాడూ
బంగరు బొమ్మా ఊగాడూ
తంగేడు పువ్వా ఊగాడూ
గుడిపావురమా ఊగాడూ
కన్నుల వెలుగా ఊగాడూ
సొగసుల గువ్వా ఊగాడూ
శుకమా పికమా ఊగాడూ
చక్కని సెమలీ ఊగాడూ
చక్కెర బొమ్మా ఊగాడూ

అదే బాలికలయితే ఇలా ఊగిస్తూ పిల్లలకి ఆనందం కలిగిస్తారు

ఊగిందమ్మా ఊగిందీ
ఊగే చిలుకా ఊగిందీ
బంగరు బొమ్మా ఊగిందీ
తంగేడు పువ్వా ఊగిందీ
గుడిపావురమా ఊగిందీ
కన్నుల వెలుగా ఊగిందీ
సొగసుల గువ్వా ఊగిందీ
శుకమా పికమా ఊగిందీ
చక్కని నెమలీ ఊగిందీ
చక్కెర బొమ్మా ఊగిందీ